క్లుప్తంగా...

నేడు ఇండియన్ స్వచ్ఛత లీగ్

మణికొండ: నార్సింగి మున్సిపల్ పరిధిలో ఆదివారం ఇండియన్ స్వచ్ఛత లీగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు ఇండియన్ స్వచ్ఛత లీగ్ కార్యక్రమంలో గండిపేట చెరువు పరిసర ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

నేడు విశ్వకర్మ యజ్ఞమహోత్సవం

మైలార్‌దేవ్‌పల్లి: రంగారెడ్డి జిల్లా విశ్వబ్రహ్మణ(విశ్వకర్మ) సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17న కాటేదాన్ శాంతినగర్‌లోని శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నటుల దేవాలయ వ్యవస్థాపకులు పులిగిళ్ల శ్రీనివాసచారి, యజ్ఞ కమిటీ అధ్యక్షులు డాక్టర్ వెంకటస్వామిచారిలు తెలిపారు. శనివారం కాటేదాన్‌లోని దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్, ఎమ్మెల్సీ మధుసుధనచారి తదితరులు హాజరవుతారన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

రాజేంద్రనగర్: తెలంగాణ రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్‌తో 200 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాతున్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రంగారెడ్డి జిల్లా బీజేపీ నాయకులు వై.శ్రీధర్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు జి.బాబురావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాజేంద్రనగర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వై.శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో 200 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారన్నారు. కార్యక్రమంలో డి.సత్యనారాయణ, బండారి బాలకృష్ణ పాల్గొన్నారు.

మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలి





అత్తాపూర్: మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించాలని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మొండ్ర సంగీతగౌరీశంకర్ అన్నారు. హైదర్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు శనివారం మట్టి ప్రతిమలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, బీజేపీ నాయకులు సత్యనారాయణముదిరాజ్, సులిగే వెంకటేష్, బిట్కూరి సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మణికొండ: పర్యావరణ పరిరక్షణలో అందరి భాగస్వామ్యం అవసరమని వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వెల్లడించారు. మణికొండలో వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్కాపూర్ టౌన్‌షిప్ రోడ్ నెంబర్ 17లో మట్టి వినాయక విగ్రహాలను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

రాజేంద్రనగర్: గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ పత్తికుంట వద్ద ఏర్పాట్లను గణేష్‌ఉత్సవ కమిటీ సభ్యులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజేంద్రనగర్ పత్తికుంటకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున గణేష్ నిమజ్జనానికి విగ్రహాలు తరలిరానున్నాయన్నారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, డి.సత్యనారాయణ పాల్గొన్నారు.



పత్తికుంట వద్ద పనులను పరిశీలిస్తున్న గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు

బీజేపీ నాయకుల బైక్ ర్యాలీ



మణికొండలో బైక్ ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నాయకులు

మణికొండ: అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం పాటుపడుతోంది అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని బీజేపీ సీనియర్ నాయకులు అంజన్‌కుమార్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కె.నరేందర్‌రెడ్డిలు అన్నారు. గండిపేట మండలంలో శనివారం ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీజేపీ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ విశ్వకర్మ యువజన ప్రారంభించనున్నారన్నారు. రాష్ట్ర నాయకులు పాకనాటి సత్యనారాయణ, నార్సింగి మున్సిపల్ అధ్యక్షులు చిక్కిరి భిక్షపతియాదవ్, మణికొండ మున్సిపల్ అధ్యక్షులు చిలుకూరి బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

పీరంచెరువులో నాలుగు ఇళ్లలో చోరీ

మణికొండ: ఒకే కాలనీలో నాలుగు ఇళ్లలో చోరీ చేసి 10 తులాల బంగారం, వెండి పట్టీలను దొంగిలించిన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పీరం చెరువు, హిమగిరినగర్ కాలనీలో శుక్రవారం రాత్రి జరిగింది. క్రైం సీఐ శ్రీనివాస్ తెలిపిన మేరకు... చండికేశ్వర్ అనే టైలర్ శుక్రవారం హనుమకొండలోని తన బంధువుల ఇంటికి వెళ్లి శనివారం వచ్చారు. వచ్చే సరికి ఇంటి తాళం పగలగొట్టి ఉండటం, ఇంట్లోని పది తులాల బంగారం, వెండి కనిపించకపోవటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే కాలనీలోని మరో మూడు గృహాల తాళాలను పగలగొట్టినా వారి ఇళ్లలో విలువైన వస్తువులు ఏమి లేకపోవటంతో చోరీ జరగలేదు. చండికేశ్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని క్రైం సీఐ తెలిపారు.

నిత్య విద్యార్థులుగా ఉండాలి

యూజీసీ చైర్మన్ ప్రొఫెసర్ మామిడాల జగదీష్‌కుమార్



మణికొండ: వేగంగా మారుతున్న ప్రపంచంలో ప్రతి ఒక్కరూ నిత్య విద్యార్థులుగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉందని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మెన్, ప్రొఫెసర్ మామిడాల జగదీష్‌కుమార్ అన్నారు. ఇక్ఫాయ్ 13వ వార్షిక స్నాతకోత్సవం శనివారం నార్సింగిలోని ఓం కన్వెన్షన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ .. మన దేశం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించినందున అనేక అవకాశాలు వస్తాయన్నారు. అధ్యక్షతన వహించిన చాన్సలర్ డాక్టర్ రంగరాజన్ మాట్లాడుతూ దేశ నిర్మాణానికి ఉన్నత విద్య ఎంతో ముఖ్యమన్నారు. ఇక్ఫాయ్ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఐఎస్. గణేష్ ఈ సంవత్సరం విశ్వవిద్యాలయం సాదించిన పురోగతిని వివరించారు.

జన్యు సంబంధ వ్యాధులపై అవగాహన



శంషాబాద్ రూరల్: మండలంలోని పాల్మాకు ల శివారులో ఉన్న మోడల్ స్కూల్‌లో శనివారం విద్యార్థులకు జన్యు సంబంధ వ్యాధులపై అవగాహన కల్పించారు. సీసీఎంబీ రీజనల్ సైన్స్ సెంటర్ వారి ఆధ్వర్యంలో మొబైల్ వాహనంలో విద్యార్థులకు జన్యుపరమైన అంశాలను వివరించారు. ఈ వ్యాధి సోకేందుకు గల కారణాలను తెలియజేశారు. ప్రిన్సిపాల్ విష్ణుప్రియ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆరు కార్లు ధ్వంసం

రాజేంద్రనగర్: పీవీ నర్సింహ్మారావు ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నెంబర్ 145 వద్ద ముందు వెళుతున్న వాహనాన్ని వెనుక వస్తున్న వాహనాలు వరుసగా ఢీకొట్టడంతో ఆరు వాహనాలు ధ్వంసం అయ్యాయి. ఈ సంఘటన శనివారం తెల్లవారుజామున 5.30 గంటల ప్రాంతంలో జరిగింది. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ధ్వంసమైన వాహనాలను స్టేషన్‌కు తరలించారు. ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదని ఇన్‌స్పెక్టర బోస్ తెలిపారు.

ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



18వ డివిజన్‌లో తోకల ఆరోగ్య రథ సేవలను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

బండ్లగూడ: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆయుష్మాన్ రాజేంద్రనగర్ తోకల ఆరోగ్య రథాన్ని ప్రారంభించినట్లు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ నీరుడు శేఖర్‌ముదిరాజ్‌లు అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్‌లోని 60 గజాల బస్తీలో తోకల ఆరోగ్య రథాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాంతానికి చెందిన 150 మందికి ఉచిత వైద్య సేవలు నిపుణులైన డాక్టర్ల బృందం వైద్య సేవలు అందించారు. వైద్య సేవలు అందించి వారికి ఉచితంగా మందులను, కంటి అద్దాలను అందజేశారు. కార్యక్రమంలో అశోక్‌గౌడ్, పవన్‌సాయి, అరుణ్, కిరణ్, శ్రీనివాస్, నాగిరెడ్డి, శేఖర్, సాయినాథ్‌రెడ్డి, ఈగ లక్ష్మణ్, భారత్, లక్ష్మణ్, చరణ్, ప్రవీణ్, ప్రేమ్‌కుమార్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

మణికొండ క్వార్టర్స్‌లో ఉచిత వైద్య శిబిరం



మణికొండ: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్ పరిధిలోని దివ్య జ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో స్టార్ హాస్పిటల్, అంపత్ ల్యాబ్ వారి సహకారంతో ధన్వి హెల్త్ కేర్ నిర్వహకులు మణికొండ క్వార్టర్స్‌లోని కమ్యూనిటీహాల్‌లో ఉచిత హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నరేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంజన్‌కుమార్‌గౌడ్, వార్డు కౌన్సిలర్ శైలజ పాల్గొన్నారు.

సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించే కుట్ర



మాట్లాడుతున్న సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

రాజేంద్రనగర్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించే కుట్ర బీజేపీ చేస్తోందని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్‌రావులు అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ కేంద్రంలో ఏఆర్ దేవరాజ్ భవన్ బుద్వేల్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవ సభ రాజేంద్రనగర్ సీపీఐ నియోజకవర్గ కోకన్వీనర్ వనంపల్లి జైపాల్‌రెడ్డి అధ్యక్షత నిర్వహించారు. సాయుధ పోరాటం తెలంగాణ సమాజ స్థితిని మార్చిన రైతాంగ పోరాటం చరిత్రలో చెరగని ముద్ర వేసిందన్నారు. 4500 మంది అమరుల రక్తంతో తడిసిన తెలంగాణ నేల వెట్టి చాకిరి నుంచి విముక్తి చేసిందన్నారు. కార్యక్రమంలో ఏఐటియూసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి యాదయ్య, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

డ్రైవర్ నిర్లక్ష్యానికి బాలుడు మృతి



వికాస్ కుమార్ (ఫైల్)

మైలార్‌దేవ్‌పల్లి: డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఓ చిన్నారి మృతి చెందిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు.. మధ్యప్రదేశ్‌కు చెందిన బినీత్‌కుమార్ కోల్ తన కటుంబంతో హైదరాబాద్‌కు వలస వచ్చాడు. కాటేదాన్ పారిశ్రామికవాడలో పని చేస్తు మధుబన్ కాలనీలో భార్య, పిల్లలతో ఉంటున్నాడు. వీరి చిన్న కుమారుడు వికాస్‌కుమార్(4) శనివారం ఉదయం రోడ్డు పక్కన ఆడుకుంటున్నాడు. ప్రమాదవశాత్తు కిందపడిపోగా అటువైపుగా వెళ్తున్న వేస్ట్ కాటన్ ట్రాలీ ఆటో బాబుపై నుంచి వెళ్లింది. ఈ సంఘటనలో బాలుడు అక్కడిక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వీధి కుక్కలను పట్టుకున్న మున్సిపల్ అధికారులు

శంషాబాద్: పట్టణంలోని అహ్మద్‌నగర్‌లో ఇటీవల కుక్కల స్వైరవిహారంలో ఆరుగురు చిన్నారులు గాయపడ్డారు. కొందరు ఆస్పత్రుల పాలయ్యారు. దీంతో మున్సిపాలిటీ అధికారులు శనివారం అహ్మద్‌నగర్, సాదత్‌కాలనీ తదితర బస్తీల్లో ఉన్న వీధి కుక్కలను వలవేసి పట్టుకుని వ్యాన్లలో తరలించారు. మున్సిపాలిటీలో కుక్కల బెడదను తగ్గించేందుకు నిరంతర ప్రక్రియ కొనసాగుతోందని మున్సిపల్ కమిషనర్ భోగీశ్వర్లు అన్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన మేయర్

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను శనివారం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ క్వాలిటీ కంట్రోల్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అసౌకర్యాలను గుర్తించి కిస్మత్‌పూర్ రాక్‌చర్చి నుంచి వివేకానంద విగ్రహం వరకు రోడ్డు పనులను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పనులను పూర్తి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలన్నారు. డీఈ యాదయ్య, ఏఈఈ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.


కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభ విజయవంతం చేయాలి

రాజేంద్రనగర్: కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఎన్‌ఎస్‌యూఐ రాజేంద్రనగర్ నియోజకవర్గ అధ్యక్షులు కొండకళ్ల నాగేందర్‌రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్‌లోని కార్యాలయంలో ఆయన శనివారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌యూఐ రాజేంద్రనగర్ నియోజకవర్గ అధ్యక్షులు కొండకళ్ల నాగేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 17న తుక్కుగుడలో జరిగే కాంగ్రెస్ పార్టీ విజయభేరి భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున నాయకులతో తరలివెళ్తున్నామన్నారు.

ప్రధానికి బహుమానం!

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు పంపిన చిత్రం

- ప్రధాని మోదీ పుట్టినరోజు బహుమానంగా చిత్రీకరించిన అతిపెద్ద ఆప్టికల్ ఇల్యూషన్ చిత్రం
- తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు



రవికుమార్ ఆప్టికల్ ఇల్యూషన్ ఆర్ట్‌లో రూపొందించిన ప్రధాని చిత్రం


శంషాబాద్: కళ్లకు భ్రాంతి కలిగించేలా ఒకే చిత్రంలో బహురూపాలను పొందుపర్చి ఇంటీరియర్ డిజైనర్ రవికుమార్ చేసిన చిత్రం వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు శనివారం పంపారు. భారత ప్రధాని నరేంద్రమోదీ పుట్టిన రోజును పురస్కరించుకుని పన్నెండు అడుగుల వెడల్పు.. ఎనిమిది మీటర్ల ఎత్తులో ఉన్న ఈ చిత్రాన్ని ఆప్టికల్ ఇల్యూషన్ (కళ్లకు భ్రాంతి) కలిగించేలా రూపొందించారు ఊట్‌పల్లి వాసి కలవల రవికుమార్. ఇందులో ఓ కంటిలో సైనికుడి బొమ్మను.. మరో కంటిలో సాగు చేస్తున్న రైతు బొమ్మను పొందుపర్చాడు. ఇల్యూషన్ విభాగంలో ప్రపంచంలోనే ఇది అతి పెద్దది కావడంతో దానిని గిన్నిస్ బుక్ రికార్డ్స్ గ్రహీత, పాలమూరు విశ్వవిద్యాలయం ఆంగ్ల ఆచార్యులు శ్రీనాథాచారి, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వ్యవస్థాపకులు వెంకటాచారి ఆధ్వర్యంలో ఆవిష్కరించి వివరాలను నమోదు చేసి చిత్రీకరణ జరిపి సంబంధిత విభాగాలకు పంపారు. ఈ సందర్భంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు చేసి అతడికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ... రవికుమార్ సృజనాత్మకు కొనియాడారు. రవీకుమార్ చిత్రం గిన్నీస్ రికార్డును సైతం సొంత చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇల్యూషన్ ఆర్ట్‌తో పాటు అతి పెద్ద గ్రీటింగ్ కార్డుగా కూడా ఈ చిత్రానికి రికార్డులు ఉన్నాయని చిత్రకారుడు రవికుమార్ తెలిపారు. దీనిని ప్రధాని నరేంద్రమోదీకి పంపనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్‌రాజ్, బుక్క వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు చింతల నందకిశోర్ గుప్తా, కౌన్సిలర్ కె. ప్రవీణ్‌గౌడ్, కుమార్ యాదవ్, సిద్దులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్‌పాస్‌ల పంపిణీ



రాజేంద్రనగర్: విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని శ్రీ కొండా లక్ష్మణ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ నాన్ టీచింగ్ ప్రెసిడెంట్ పోతురాజు యాదయ్యమాదిగ అన్నారు. శివరాంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న వంద మంది విద్యార్థినులకు తన సొంత ఖర్చుతో బస్‌పాస్‌లను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టేంత వరకు రిలే నిరాహార దీక్ష



దీక్షకు సంఘీభావం తెలుపుతున్న వివిధ పార్టీల నాయకులు

రాజేంద్రనగర్: ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదం తెలిపేంత వరకు తమ దీక్షలను విరమరించేది లేదని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు స్పష్టం చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ మునిరాతి అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ బుద్వేల్ చౌరస్తాలోని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహంవద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారంతో ఐదవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్‌కు వస్తున్న అమిత్‌షా ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో పెట్టే తేదీని ప్రకటించాలన్నారు. సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ అనుకూలంగా తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు కోరని బాల్‌రాజ్, టీడీపీ చేవెళ్ల కన్వీనర్ సోమారం రాజ్‌కుమార్ తదితరులు మద్దతు తెలిపారు.

సుస్థిర ఆయిల్‌పామ్ ఉత్పాదన పై అవగాహన



ఏజీవర్సిటీ: ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సుస్థిర అయిల్‌పామ్ ఉత్పాదనపై అవగాహన సదస్సు నిర్వహించారు. న్యూట్రిషన్ ఇనిస్టిట్యూట్ డిప్యూటి డైరెక్టర్ టీ నాగేశ్వర్‌రావు ప్రసంగించారు. కార్యక్రమంలో అఖిల బారత మృత్తిక విభాగం సంస్థ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.